మీ వార్త మాకు పంపండి: 92949 92992

07.06.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 55

TELANGANA CAPITAL EVENING EDITION

తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

సాయంకాల పత్రిక www.telanganacapitalnews.com

పేజీలు 4



# తుమ్మిడిహెట్టి నిర్మించి తీరుతాం

**రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్**

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, మంథని: ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా నిర్మించాల్సిన తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేసి తీరుతామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లాలోని సుందిళ్ల బ్యారేజీని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా తుమ్మిడిహెట్టి నిర్మిస్తామని చెప్పామని, టర్మ్‌లోనే ఈ పూర్తి ప్రకటన వెలువడిందని, కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణపై ఫోకస్ పెట్టామని, కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలున్నా గత ప్రభుత్వం బయటపెట్టలేదని మంత్రి తెలిపారు.

2





# బీఆర్ఎస్ హ్యాట్రిక్

**సిరిసిల్ల అర్బన్ బ్యాంకుపై ఎగిరిన గులాబీ జెండా**

**ముచ్చటగా మూడోసారి కైవసం**

వరుస ఓటమిలతో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి పెద్ద ఊరటనిచ్చింది. సిరిసిల్ల అర్బన్ బ్యాంకుపై మూడోసారి గులాబీ జెండా ఎగురవేసింది. నిన్నటి రోజున సిరిసిల్ల అర్బన్ బ్యాంకు 12 డైరెక్టర్ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్యానల్ 8 స్థానాల్లో గెలిచారు. బీజేపీ, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు చెరో స్థానం గెలువగా ఇండిపెండెంట్ అభ్యర్థులు రెండు స్థానాల్లో గెలుపొందారు.

2

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టేందుకు బీజేపీ సిద్ధమైంది. ఎన్డీయే పక్ష నేతగా ఎంపీలంతా కలిసి మోడీని ఈ రోజు ఎన్నుకున్నారు. దీంతో తదుపరి మంత్రివర్గ కూర్పుపై బీజేపీ ఫోకస్ చేసినట్లుగా తెలుస్తోంది. అయితే.. ఈసారి భారీ మెజార్టీతో కరీంనగర్ స్థానం నుంచి గెలుపొందిన బండి సంజయ్ కుమార్ సైతం కేబినెట్ బెర్త్ రేసులో ఉన్నారని సమాచారం. సంజయ్‌కి కేంద్ర మంత్రి పదవి ఇవ్వబోతున్నారని సమాచారం అందుతోంది. ఈ మేరకు అధిష్టానం ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లుగానూ తెలిసింది. ఈసారి తనకు మంత్రి పదవి దక్కుతుందని అటు సంజయ్ సైతం ఆశతో ఉన్నట్లుగా సమాచారం. ఈనెల 9న ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం చేయనున్న క్రమంలో.. అదే రోజు బండి సైతం ప్రమాణ స్వీకారం చేస్తారని ఢిల్లీ వర్గాల ద్వారా తెలిసింది.

2

# బండికి.. కేబినెట్ బెర్త్?





**ఎన్డీయే పక్ష నేతగా ఎన్నికైన మోడీ**

**మంత్రివర్గం కూర్పుపై కొనసాగుతున్న చర్చ**

**ఆశలపల్లకిలో సంజయ్ కుమార్**

**గతంలోనే ప్రధాని నుంచి స్పష్టమైన హామీ**

# బండికి కేబినెట్ బెర్త్..?



## ఎన్డీయే పక్ష నేతగా ఎన్నికైన మోడీ

### మంత్రివర్గం కూర్పుపై కొనసాగుతున్న చర్చ

### ఆశలపల్లకిలో సంజయ్ కుమార్

### గతంలోనే ప్రధాని నుంచి స్పష్టమైన హామీ

**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)**

మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టేందుకు బీజేపీ సిద్ధమైంది. ఎన్డీయే పక్ష నేతగా ఎంపీలంతా కలిసి మోడీని ఈ రోజు ఎన్నుకున్నారు. దీంతో తదుపరి మంత్రివర్గ కూర్పుపై బీజేపీ ఫోకస్ చేసినట్లుగా తెలుస్తోంది. అయితే.. ఈసారి భారీ మెజార్టీతో కరీంనగర్ స్థానం నుంచి గెలుపొందిన బండి సంజయ్ కుమార్ సైతం కేబినెట్ బెర్త్ రేసులో ఉన్నారని సమాచారం. సంజయ్‌కి కేంద్ర మంత్రి పదవి ఇవ్వబోతున్నారని సమాచారం అందుతోంది. ఈ మేరకు అధిష్టానం ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లుగానూ తెలిసింది. ఈసారి తనకు మంత్రి పదవి దక్కుతుందని అటు సంజయ్ సైతం ఆశతో ఉన్నట్లుగా సమాచారం. ఈనెల 9న ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం చేయనున్న క్రమంలో.. అదే రోజు బండి సైతం ప్రమాణ స్వీకారం చేస్తారని ఢిల్లీ వర్గాల ద్వారా తెలిసింది.

#### పార్టీకి ఊపు తెచ్చిన సంజయ్

గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో బీజేపీ హవా కొనసాగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ ఉన్నన్ని రోజులు రాష్ట్రంలో బీజేపీ హెవా కనిపించింది. అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నా య శక్తిగానూ ఎదిగింది. అదే ఊపు అలాగే కొనసాగిస్తే రాష్ట్రంలో అధికారం చేపట్టే అవకాశాలూ లేకపోలేదని చాలా వరకు టాక్ నడిచింది. రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ బీఆర్ఎస్ పార్టీని ముప్పుతిప్పలు పెట్టారు. ఆ స్థాయిలో బీఆర్ఎస్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ విమర్శల దాడి చేశారు. నేతల అవినీతిపై భగ్గుమన్నారు. మొత్తంగా బీఆర్ఎస్‌కు బండి ముచ్చెమటలు పట్టించారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. మరోవైపు.. ఇతర పార్టీల నుంచి నేతలను బీజేపీలోకి తీసుకురావడంలోనూ సఫలం అయ్యారు. బీజేపీ అధికారంలోకి రావడం పక్కా అని అనుకున్న నేతలంతా పార్టీలోకి క్యూ కట్టారు. సంజయ్ సారథ్యంలో పార్టీ కోసం ముందుకు నడిచారు. రాష్ట్రంలో అంతటి ఊపులో ఉన్న పార్టీకి అధిష్టానం తీసుకున్న నిర్ణయంతో భారీ నష్టం వాటిల్లింది.

#### బీఆర్ఎస్ కేసులతో వేధించినా..

రాష్ట్ర అధ్యక్ష పదవి హెూదాలో ఉన్న బండి సంజయ్‌ని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేసులతో వేధించింది. ప్రజా సమస్యలపై పోరాడిన సంజయ్‌ని కార్నర్ చేస్తూ అప్పటి నేతలు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఆయన ఫోన్ ట్యాప్ చేయడమే కాకుండా.. లేనిపోని కేసుల్లోనూ ఇరికించారు. అరెస్టు చేశారు.. జైలులో పెట్టారు. అయినా.. ఏనాడూ వెనక్కి తగ్గకుండా ఆయన పార్టీ కోసం పోరాడారు. కేసులకు వెరవకుండా పోరాటాన్ని కొనసాగించారు.

#### మోడీ నుంచి హామీ..

ఉన్నట్టుండి బండి సంజయ్‌ని రాష్ట్ర అధ్యక్షుడి పదవి నుంచి తప్పించారు. కిషన్ రెడ్డిని అధ్యక్షుడిగా నియమించారు. దాంతో పార్టీకి ఉన్న ఊపు కాస్త ఒక్కసారిగా పడిపోయింది. అయితే.. రాష్ట్ర అధ్యక్షుడిగా సంజయ్‌ని తప్పించే క్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆయనకు ఓ ప్రధాన హామీ ఇచ్చినట్లుగా అప్పట్లో ప్రచారం జరిగింది. మళ్లీ పార్టీ అధికారంలోకి వచ్చిన కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుంటామని మోడీ స్పష్టమైన హామీ ఇచ్చారని తెలిసింది. దాంతో ఆ హామీ మేరకు నరేంద్ర మోడీ ఈసారి సంజయ్‌ని కేబినెట్ బెర్త్‌లోకి తీసుకుంటారని బండి అనుచరులు సైతం ఆశలపల్లకిలో ఉన్నారు. రాష్ట్రం నుంచి పలువురు సీనియర్ నేతలు మంత్రి పదవుల కోసం పోటీ పడుతున్నా.. అధిష్టానం ఆలోచనలో మాత్రం సంజయ్ పేరే ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే రెండు సార్లు గెలుపొందడం.. ఈసారి అత్యధిక మెజార్టీని సాధించడంతో పార్టీ సైతం బండి పట్ల పాజిటివ్ వైఖరితో ఉన్నట్లుగా సమాచారం.

#### రాష్ట్రానికి మూడు బెర్త్‌లు

మరోవైపు.. రాష్ట్రానికి మూడు బెర్త్‌లు ఇస్తారంటూ ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. అయితే.. అందులో ఒకటి కిషన్ రెడ్డి ఎప్పటి నుంచో కేంద్ర మంత్రిగా కొనసాగుతుండగా.. ఆయనతోపాటు మరో ఇద్దరికి ఛాన్స్ వచ్చే అవకాశం ఉంది. దాంతో బండికి కూడా అవకాశం దక్కే సూచనలే కనిపిస్తున్నాయి. సంజయ్‌తో పాటు మరొకరికి కేబినెట్లోకి వెళ్తారని తెలుస్తోంది.



# తుమ్మిడిహెట్టి నిర్మించి తీరుతాం

### రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, మంథని:** ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా నిర్మించాల్సిన తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేసి తీరుతామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లాలోని సుందిళ్ల బ్యారేజీని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా తుమ్మిడిహెట్టి నిర్మిస్తామని చెప్పామని, టర్మ్‌లోనే ఈ పూర్తి ప్రకటన వెలువడిందని, కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణపై ఫోకస్ పెట్టామని, కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలున్నా గత ప్రభుత్వం బయటపెట్టలేదని మంత్రి తెలిపారు. కాళేశ్వరంలో సుందిళ్ళ, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టు, బ్యారేజి లు డ్యామేజ్ అయ్యాయని చెప్పారు. ఎన్డీఎస్ఏ అధికారులు ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా కాళేశ్వరం పునరుద్ధరణ చేపట్టామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీకి పనులను పరిశీలించే బాధ్యత అప్పజెప్పమన్నారు. టెస్ట్, ఏ పనులు చేయాలో ఎన్డీఎస్ఏ తెలిపిందన్నారు. ఎన్నికల సందర్భంగా పనుల పరిశీలన వీలుకాలేదని, కంపెనీలకి పనులు అప్పజెప్పామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా పనులు వేగవంతం చేస్తామన్నారు. జస్టిస్ ఘోష్ కమీషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్టులు పరిశీలన చేస్తున్నామని వివరించారు. కన్నెపల్లి పంప్ హౌజ్ వద్ద రిపేర్ చేయాల్సిన మిగిలిన 11 మోటార్లు కూడా బాగు చేస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు.





# బీఆర్ఎస్ హ్యాట్రిక్

### సిరిసిల్ల అర్బన్ బ్యాంకుపై ఎగిరిన గులాబీ జెండా

### ముచ్చటగా మూడోసారి కైవసం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** వరుస ఓటమిలతో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి పెద్ద ఊరటనిచ్చింది. సిరిసిల్ల అర్బన్ బ్యాంకుపై మూడో సారి గులాబీ జెండా ఎగురవేసింది. నిన్నటి రోజున సిరిసిల్ల అర్బన్ బ్యాంకు 12 డైరెక్టర్ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్యానల్ 8 స్థానాల్లో గెలిచారు. బీజేపీ, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు చెరో స్థానం గెలువగా ఇండిపెండెంట్ అభ్యర్థులు రెండు స్థానాల్లో గెలుపొందారు. ఈ రోజు నూతన పాలకవర్గం కోసం ఎన్నికలు జరుపగా చైర్మన్‌గా బీఆర్ఎస్ ప్యానెల్ అభ్యర్థి రాపెల్లి లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్‌గా అడ్డగట్ల మురళి నామినేషన్ వేశారు. సింగిల్ నామినేషన్ దాఖలుతో చైర్మన్‌గా రాపెల్లి లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్లుగా అడ్డగట్ల మురళి ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.





## సోమవారం నుంచి ప్రజావాణి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, పెద్దపల్లి:** లోక్‌సభ సాధారణ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్‌సభ ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉండడం వలన ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా నిర్వహించలేదని, ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ ముగిసినందున తిరిగి ఈ నెల 10న సోమవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు గమనించి ప్రజావాణిలో తమ అర్జీలను అందించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, తంగళ్లపల్లి:** తంగళ్లపల్లిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో ఫైన్ ఆర్ట్స్ డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.రజిని ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను బీఏ హానర్స్ ఫ్యాషన్ డిజైన్, బీఏ హానర్స్ ఇంటీరియర్ డిజైన్, బీఏ హానర్స్ ఫోటోగ్రఫీ కోర్సులలో ప్రవేశాలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన గిరిజన, గిరిజనేతర విద్యార్థినులు ఇంటర్, టెన్త్, కుల ఆదాయ ధ్రువకరణ సర్టిఫికెట్స్ తో ఈనెల 13 వ తేదీ లోపల కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 95020 82958 నెంబర్‌లో సంప్రదించగలరని కోరారు.

## ఏడు మండలాలకు నీటి సరఫరా నిలిపివేత

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** మిషన్ భగీరథ ద్వారా జరిగే నీటి సరఫరా మానకొండూరు, హుస్నాబాద్ నియోజకవర్గంలోని మహమ్మదాపూర్‌లో గల సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా రెండు రోజులపాటు నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని హుజురాబాద్ మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.రాంకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శని, ఆదివారాలలో బెజ్జంకి, గన్నేరువరం, ఇల్లంతకుంట, కోహెడ, హుస్నాబాద్, అక్కన్నపేట, భీమదేవరపల్లి మండలాలకు నీటి సరఫరా ఉండదని, ఆయా మండలాల ప్రజలు సహకరించాలని కోరారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ప్రధానోపాధ్యాయురాలు సత్తెమ్మ కుటుంబాన్ని శుక్రవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ముగించుకొని ఇంటికి వస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు తెలపడంతో రోడ్డు ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటామని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు.

# మోడీ మోసాలపై పోరాడుతాం..

**దేశంలో మోడీ ఇమేజ్ తగ్గింది**

**కాంగ్రెస్‌ను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు**

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, పెద్దపల్లి:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ మోసాలపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాడుతామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 10ఏళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజలకు ప్రధానిగా మోడీ ఏం చేశారని ప్రశ్నించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ యువతను మోసం చేశారని విమర్శించారు. యువశక్తిని నిర్వీర్యం చేసిన బీజేపీకి దేశంలో ఆదరణ తగ్గిందన్నారు. రాహుల్ పోరాటం ఫలించిందన్నారు. రాహుల్ భావి భారత ప్రధాని కావడం ఖాయమన్నారు. గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేసినట్లు, 3 రోజుల్లోనే ధాన్యం డబ్బులు చెల్లించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదు కిలోలు, ఆరు కిలోల కటింగ్ ఉండేదని తమ ప్రభుత్వ హయాంలో ఒక గింజ కూడా కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు రైతుల ఖాతాల్లో 90శాతం డబ్బులు వేశామన్నారు. సమావేశంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉజ్వల భవిష్యత్తు

**సిరిసిల్ల జిల్లా విద్యాధికారి రమేశకుమార్**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నామని, విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ కోరారు. బడిబాటలో భాగంగా కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల చేపట్టిన తారకరామానగర్, గణేష్ నగర్, సుందరయ్య నగర్ ప్రాంతాల్లో చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సకల సౌకర్యాలతో, సరికొత్త హంగులతో, అర్హతగల ఉపాధ్యాయులతో, ఆధునిక పరిజ్ఞానంతో, అమ్మ ఆదర్శ కమిటీలతో, డిజిటల్ తరగతులతో, విశాలమైన భవనాలతో, చక్కని క్రీడా ప్రాంగణాలతో ప్రభుత్వ పాఠశాలలు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలలో చేరాలని, చేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతి లాల్, సెక్టోరియల్ అధికారి సతీష్,ఉపాధ్యాయులు రవీందర్, మహేందర్ రెడ్డి, గోవిందరావు, సరిత, సమ్మయ్య, ఫాతిమా, నీరజ, నసీరుద్దీన్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, వెంకటస్వామి, సత్యకుమారి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూల బొకేలు వద్దు.. పుస్తకాలు ఇవ్వండి

**మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** తన జన్మదినం సందర్భంగా పలువురు తనకు శుభాకాంక్షలు తెలపడానికి వస్తూ పూల బొకేలు, శాలువాలు తెస్తున్నారని, ఒక్కరోజులో వాడిపోయే పూలు దేనికీ ఉపయోగపడని, జారిపోయే శాలువాలు అవసరం లేదని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తేల్చిచెప్పారు. అవి మీ ఆత్మీయ స్పర్శకు ఆనవాల్లుగా ఉంటాయని, రేపటి తరానికి వెలుగులను పంచే, జ్ఞాన జ్యోతులైన విద్యార్థిని, విద్యార్థుల కొరకు నోటుబుక్కులను, పుస్తకాలను, పెన్నులను తీసుకొని వస్తే సంతోషిస్తానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే బడుగు బలహీన వర్గాల వారి పిల్లలకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. తన విన్నపాన్ని మన్నించాలని ఈ సందర్భంగా కోరారు.



## అంగన్వాడీ టీచర్ల బడిబాట ర్యాలీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జయశంకర్ బడిబాట కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రం బెజ్జంకి లోని అంగన్ వాడీ టీచర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ టీచర్లు ర్యాలీగా ఇల్లు ఇల్లు తిరుగుతూ 3 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలను తమ పాఠశాలలకు పంపాలని కోరినారు . తాము ఆట, మాట, పాట పద్దతిలో పిల్లలకు మంచి విద్యను అందిస్తున్నామని, అలాగే పౌష్టికాహారం కూడా ఇస్తున్నామని వారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు జయలక్ష్మి, భూదేవి, కనకలక్ష్మి, జమున, కవితతోపాటుగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నా రోజు శంకరాచారి, శ్రీవిద్య, అమ్మ కమిటీ సభ్యులు, పిల్లలు, పలువురు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### మల్టీ టాలెంటెడ్..

# తాన్యా

తాన్యా చౌదరి ఒక స్ఫూర్తిదాయకమైన మోడల్, బ్లాగర్ మరియు సామాజిక కార్యకర్త. అనేక రంగాలలో తరంగాలను సృష్టిస్తున్నారు. సఫీపూర్‌లో జన్మించిన ఆమె ఫిజియోథెరపిస్ట్ కూడా. నిష్కళంకమైన శైలి మరియు సహజమైన అందం కోసం తాన్య అత్యంత ప్రసిద్ధి చెందింది. ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో విస్తారమైన ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది, ముఖ్యంగా భారతదేశం మరియు గల్ఫ్ దేశాలలో ఆమె ఫ్యాషన్ పోస్ట్‌లు పెద్ద సంఖ్యలో అభిమానులతో ప్రతిధ్వనించాయి. ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో 195కె కంటే ఎక్కువ మంది అనుచరులను కలిగి ఉంది. ఇక్కడ ఆమె తన స్టైలిష్ దుస్తులను మరియు ఫ్యాషన్ అంతర్దృష్టులను క్రమం తప్పకుండా పంచుకుంటుంది. అంతకుముందు ఆమె యూట్యూబ్‌లో 'తూ నా మిలా' అనే వీడియో సాంగ్‌తో సంగీత పరిశ్రమలోకి అడుగుపెట్టింది. తన మోడలింగ్ పోర్ట్‌ఫోలియోతో పాటు, తాన్య సామాజిక సేవలో ఉద్రేకంతో నిమగ్నమై ఉంది, అవసరమైన వారికి అవగాహన కల్పించడానికి మరియు ఆదుకోవడానికి బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. తాన్య ఇటీవలి ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లు చాలా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఆమె గుర్తించదగిన చిత్రాలలో ఒకటి ఆమె అందమైన పూల చీరను ధరించి 'పూల ఫాంటసీలో చుట్టబడింది' అనే శీర్షికతో ట్యాగ్ చేయబడింది. ఈ చిత్రం ఆమె దయ మరియు విశ్వాసాన్ని ప్రదర్శిస్తుంది, సాంప్రదాయ ఆకర్షణ మరియు సమకాలీన నైపుణ్యం రెండింటినీ వెదజల్లుతున్న శక్తివంతమైన పూల డిజైన్‌ను ధరించింది.



cinema

